# వాన బీభత్సం

జిల్లా వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి, వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. గురువారం బయ్యారంలో పందిపంపుల, మసివాగు, వట్టేరు, అలిగేరు, పాకాల వాగులు ప్రమాదకరస్థాయిలో ప్రవహించటంతో మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని పాకాల, అలిగేరు, జిన్నెలవర్రెలో కొనసాగుతున్న వరద ప్రవాహంను కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్‌చంద్రపవార్, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు పరిశీలించారు. దోర్నకల్ సమీపంలోని మున్నేరువాగుకు వరద పోటెత్తింది. నెల్లికుదురు మండలంలో చెరువులు మత్తళ్లు పోస్తున్నాయి. మండలంలోని మునిగలవీడు గ్రామ పరిధిలోని మొండి వాగు పరిధిలో ట్రాక్టర్ వరదనీటిలో మునిపోయింది. కేసముద్రం ఇంటికన్నె రైల్వేస్టేషన్ సమీపంలో కల్వర్టు వద్ద వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో, పలు రైళ్లను కేసముద్రంస్టేషన్‌లో 20 నిమిషాల పాటు నిలిపివేశారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అర్పనపల్లి వట్టివాగు వరద ఉధృతిని పరిశీలించి పూజలు చేశారు. మున్నేరువాగు ఉధృతిలో ఇరుక్కుపోయిన మల్లయ్య అనే తోటమాలిని మహబూబాబాద్ రూరల్ ఎస్సై రాంచరణ్ జమాండ్లపల్లి నుంచి ఐదుగురు యువకులను పిలిపించి ఒడ్డుకు చేర్చి రక్షించారు. గంగారం మండలంలోని కామారం గ్రామంలో పిడుగు పడి రైతు ఈక సత్యం చెందిన రెండు దుక్కిటెద్దులు మృతిచెందాయి. చిన్నగూడూరు మండలంలోని బ్రిడ్జి వద్ద ఆకేరు వాగును ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సందర్శించి, వాగు ఉధృతిని పరిశీలించారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున వాగు వద్ద సెల్ఫీలు, చేపల వేటకు వెళ్లవద్దన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


కేసముద్రం: కోమటిపల్లిలో వర్షానికి కూలిన ఇల్లు


దోర్నకల్: వర్షానికి కూలిన ఇల్లు


నెల్లికుదురు: బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో కూలిన ఇంటి వద్ద బాధితులు


గూడూరు: తేజావత్‌రాంసింగ్‌తండాలో..


మహబూబాబాద్ రూరల్: రేగడి తండాలో ఇంటిపై విరిగిపడిన చెట్టు


గంగారం: జంగాలపల్లి గ్రామంలో వర్షానికి నేలమట్టమైన భూక్య బాలునాయక్ ఇల్లు


దోర్నకల్: ముల్కలపల్లిలో నీట మునిగిన నర్సరీ


బయ్యారం: వరద పరిస్థితిపై మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ, జెడ్పీ చైర్‌పర్సన్


చిన్నగూడూరు: ఆకేరు వాగు ఉధృతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్


కేసముద్రం: రంగాపురంలో వరద ఉధృతికి కొట్టుకుపోయిన తారు రోడ్డు


కేసముద్రం: అర్పనపల్లి వట్టివాగు వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్


దంతాలపల్లి: వరదలో చిక్కుకున్న దూడను ఒడ్డుకు చేరుస్తున్న రైతు


గూడూరు: ప్రవహిస్తున్న పాకాలవాగులో గంగా పూజలు చేస్తున్న మహిళలు


గంగారం: కామారంలో పిడుగుపడి మృతిచెందిన దుక్కిటెద్దులు


దోర్నకల్: చాప్లాతండా వైకుంఠధామాన్ని చుట్టుముట్టిన వరదనీరు


బయ్యారం సమీపంలోని అలిగేటి వద్ద వరదనీటిలో మునిగిన వైకుంఠధామం


గార్ల సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పాకాల ఏరు


నర్సింహులపేట: కొమ్ములవంచలో ఉధృతంగా మత్తడి పోస్తున్న కొచ్చెరువు


నెల్లికుదురు: మొండి వాగులో మునిగిన ట్రాక్టర్


మరిపెడ: మరిపెడ నుంచి గిరిపురం వెళ్లే రోడ్డు ..


మరిపెడ రూరల్: ధారావత్ తండా సమీపంలో చేపలు పడుతున్న ప్రజలు


చిన్నగూడూరు: నీట మునిగిన పల్లెప్రకృతి వనం, కంపోస్ట్ యార్డ్, వైకుంఠధామం


దోర్నకల్: ఉయ్యాలవాడ క్రాస్ రోడ్డు వద్ద దారిని మూసిన పోలీసులు


దోర్నకల్: వరదతో కోతకు గురవుతున్న మున్నేరు బ్రిడ్జి రోడ్డు


గార్ల: రాంపురంలో ప్రాథమిక పాఠశాలలోకి చేరిన పాకాల వరదనీరు


మరిపెడ రూరల్: భక్యాతండా పాలేరు వాగులో మునిగిన పంటను చూపిస్తున్న దివ్యాంగుడు

## క్లుప్తంగా

### వలలో చిక్కిన పెద్ద చేపలు


గూడూరులో..


కురవి: సీరోలులో..

**గూడూరు/కురవి:** గూడూరు మండలంలోని నాయకపల్లి పెద్ద చెరువులో గురువారం మత్స్యకారులు అలుగుపోస్తున్న ప్రదేశంలో ఏర్పాటు చేసిన వలలలో 10 కిలోల చేప పడింది. సీరోలు మండలం తాళ్లసంకీస లోలెవల్ వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో బాదావత్ కోటేశ్, బానోత్ వినయ్‌లకు 10 కేజీల పెద్ద బంగారు తీగ చేప వలలో చిక్కడంతో సంతోషం వ్యక్తం చేశారు.

### హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**గూడూరు:** భారీ వర్షాలతో చెరువులు, కుంటలు నిండుకొని పెద్దపెద్ద బావులు, లోతైన గుంతలు నిండుకున్నాయని, ప్రమాదకర ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ అన్నారు. గురువారం గూడూరు శివారు అయోధ్యపురం వైపు పారుతున్న పాకాల వాగు ఉధృతిని, అయోధ్యపురం, గాజులగట్టు చెరువుల వద్ద అలుగులను ఆమె మహిళలతో కలిసి పరిశీలించారు. గాజులగట్టు చెరువు అలుగులో పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. వర్షాలు కురుస్తున్నందున్న ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

### ఎమ్మెల్యే పర్యటన వాయిదా

**దోర్నకల్:** భారీ వర్షాల నేపథ్యంలో శుక్రవారం నుంచి మండలంలో ప్రారంభం కావాల్సిన ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పర్యటన వాయిదా పడినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ గురువారం తెలిపారు.

### కొనసాగుతున్న సమ్మె

**గార్ల:** గార్లలో జీపీ కార్మికుల సమ్మెకు గురువారం కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో కామేపల్లి జెడ్పీటీసీ సభ్యుడు బి.వెంకట్ ప్రవీణ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు రామారావు, పృథ్వీరాజ్, శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

### పరదాల పంపిణీ



**కేసముద్రం:** మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా బుధవారం రాత్రి మూడు ఇళ్లు కూలిపోయాయి. ఈ మేరకు గురువారం ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఇళ్లపై కప్పుకునే పరదాలు, నిత్యావసర వస్తువులను బాధిత కుటుంబాలకు అందజేశారు. అదే విధంగా సీరోలు మండలం కాంపల్లి గ్రామంలో రెండు ఇళ్లు కూలిపోగా పరదాలు, నిత్యావసర వస్తువులను అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ విజిత, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రసాద్, వైస్‌చైర్మన్ నెహ్రూ నాయక్, ఎం.వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### డీసీసీ అధ్యక్షుడికి సన్మానం

**మహబూబాబాద్ రూరల్:** కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్‌గా నియామకమైన బోడ రవినాయక్ గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బోడ రవినాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

### ఆర్థికసాయం

**గూడూరు:** మండల కేంద్రంలోని చెంద్రుగూడెంకు చెందిన వీఆర్‌ఏ కొత్తూరు లక్ష్మి ఇటీవల మృతిచెందగా బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యంతోపాటు రూ.5వేల ఆర్థికసాయం అందించారు.

### రోడ్డుకు మరమ్మతులు

**దోర్నకల్:** మున్నేరువాగు బ్రిడ్జి చివరన రోడ్డు వరద ప్రవాహంతో కోతకు గురి కాగా గురువారం యుద్ధప్రాతిపదికన మరమ్మతు చర్యలు చేపట్టారు. చాప్లాతండా శ్మశానవాటిక ప్రక్కన బ్రిడ్జి రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారడంతో సీతారామా ప్రాజెక్ట్ క్యాంప్ ప్రతినిధులు స్పందించి క్యాంపు ఆవరణలో పెద్ద బండరాళ్లను ప్రొక్లెయినర్ యంత్రాల సహాయంతో బ్రిడ్జి వద్దకు చేర్చి రోడ్డు కోతకు గురైన ప్రాంతంలో అమర్చారు.

### ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**నెల్లికుదురు:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఉరి వేసుకున్న సంఘటన మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ప్రకారం గ్రామానికి చెందిన చొప్పరి అనిల్ (27) అనుమానాస్పద స్థితిలో అనిల్ ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం


సరుకులు అందజేస్తున్న బలరాంనాయక్

**మహబూబాబాద్ రూరల్:** పేద ప్రజల కోసమే కాంగ్రెస్ పార్టీ ఉందని, మానుకోట నియోజకవర్గ ప్రజల సంక్షేమం తన ధ్యేయమని మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని మంద కొమురమ్మ కాలనీ, ఎమ్మార్పీఎస్ కాలనీ, దివ్యాంగుల కాలనీలలో ప్రజలకు 30క్వింటాళ్ల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులను దాదాపుగా 500 కుటుంబాలకు గురువారం అందజేశారు. ఈసందర్భంగా బలరాంనాయక్ మాట్లాడుతూ.. అకాల వర్షంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని తెలుసుకుని తమకు ఎంతో బాధకలిగిందన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రియాజ్ అన్సారీ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీనాయక్, నాయకులు సూర్నేని రాము, భూక్యా శ్రీనివాస్, రాంకుమార్, రాకేష్, ముజ్జు, అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మేనేజర్ మృతి


నరేష్ (ఫైల్)

**మహబూబాబాద్ రూరల్:** గుండెపోటుతో టీఎస్ ఫైబర్ జిల్లా ఏరియా మేనేజర్ మృతిచెందిన సంఘటన జిల్లా కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని కొత్తగూడ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన కాగితోజు నరేష్ (40)కి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. నరేష్ తెలంగాణ రాష్ట్ర ఫైబర్ వర్క్ సంస్థలో జిల్లా ఏరియా మేనేజరుగా మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్నాడు. నాలుగేళ్లుగా ఆయన జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటూ ఇటీవల రామచంద్రాపురం కాలనీకి మారి అక్కడే ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. నరేష్ ఉద్యోగం ఔరంగాబాదులో కాగా వృత్తిరీత్యా జిల్లాకు వచ్చి పనిచేస్తున్నారు. మరో నెల రోజుల్లో ఔరంగాబాదుకే వెళ్లాల్సి ఉండగా కొద్ది రోజుల క్రితం భార్య, పిల్లలను అక్కడికి పంపించాడు. రామచంద్రాపురం కాలనీలో ఆయన అద్దెకు ఉన్న ఇంట్లో మధ్యాహ్నం సమయంలో బాత్ రూంకు వెళ్లి అందులోనే కుప్పకూలి పడిపోయాడు. ఎంత సేపటికి అతడు బయటకు రాకపోవటంతో ఆయనతోపాటు పనిచేసే మరో సహ ఉద్యోగి వెళ్లి బాత్ రూం తలుపు కొట్టి చూడగా ఎలాంటి స్పందన రాలేదు. స్థానికుల సహాయంతో సదరు సహ ఉద్యోగి బాత్ రూం తలుపు తొలగించి వెంటనే ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. నరేష్‌ను పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో మృతిచెందినట్లు ధృవీకరించారు.

## ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి


మాట్లాడుతున్న భూపాల్‌నాయక్

**కురవి:** పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తానని కిసాన్ పరివార్ వ్యవస్థాపకుడు నునావత్ భూపాల్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కిసాన్ పరివార్ అధినేత భూపాల్‌నాయక్ ఆధ్వర్యంలో సీజన్స్ హాస్పిటల్, మితేరాఫార్మా నేతృత్వంలో ఉచితంగా మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబంలో పుట్టానని, పేదల బాధలు తెలుసునని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో యువకులు అధికంగా ఉన్నారని, వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాజుగౌడ్, అరవింత్, శివన్న, గుగులోత్ బీమానాయక్, డీవై గిరి, అచ్యుత రావు, వైద్యులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట


కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రారంభ సమాచారాన్ని వీక్షిస్తున్న నాయకులు

**మహబూబాబాద్ రూరల్:** దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభమైన రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని బాలాజీ ఫర్టిలైజర్ దుకాణ సముదాయంలో ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభించిన కిసాన్ సమృద్ధి కేంద్రాల సమాచారాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా రైతులు, పట్టణ నాయకులు గురువారం టెలివిజన్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... దేశానికి రైతు వెన్నుముక అని, అలాంటి రైతుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తుందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు, వైస్ ఎంపీపీ మల్లయ్య, కాచువల్ శ్యాంసుందర్ శర్మ, మోసంగి మురళీ, ఆకుల శ్రీనువాస్, పల్లె సందీప్, వేమిశెట్టి చంద్రయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## వర్షాలతో మత్స్యకారులకు అపార నష్టం


మాట్లాడుతున్న శ్రీనివాస్

**మరిపెడ:** మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరద చేరుకొని చెరువుల్లోని చేపలన్ని బయలకు వెళ్లిపోయి మత్స్యకారులకు తీరని అపార నష్టం వాటిల్లిందని రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీనివాస్ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. మండలంలోని మత్స్యకారులకు సుమారు రూ.1.20 కోట్లు అపార నష్టం వాటిల్లిందన్నారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి జిల్లాలో నష్టపోయిన మత్స్యకారుల నివేదికను తయారు చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి నివేదికను ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మత్స్యకారులకు న్యాయం జరిగేలా కోరడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభల కురవి మండల అధ్యక్షుడు కట్ల కర్ణాకర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ దుస్సా నర్సయ్య, మరిపెడ మత్స్యపారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాము, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్


పక్షవాతం వచ్చిన వ్యక్తిని ట్రాక్టర్‌లో వాగు దాటిస్తున్న సర్పంచ్

**కొత్తగూడ:** అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తిని వాగు దాటించి కొత్తపల్లి సర్పంచ్ గుగులోతు రజిత సూర్య మానవత్వం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎదుళ్లపల్లికి చెందిన ఎదుళ్లపల్లి గ్రామానికి చెందిన గజ్జి సారయ్యకు పక్షవాతం వచ్చింది. ఆస్పత్రికి తీసుకెళ్లడానికి వాగుల కారణంగా 108 వాహనం రాలేదు. దీంతో ప్రైవేట్ వాహనంలో కొత్తపల్లి వరకు వచ్చారు. వాగు ఉధృతి ఎక్కువగా ఉండటంతో సారయ్యను కొత్తపల్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా మండల కేంద్రం వరకు తరలించగా అక్కడి నుంచి 108 ద్వారా నర్సంపేట ఆస్పత్రికి తరలించారు.

## కార్మిక గర్జనను జయప్రదం చేయాలి



**దంతాలపల్లి:** ఆగస్టు 4న హైదరాబాద్‌లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే కార్మిక గర్జనను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రంలో గల అంబేడ్కర్ కూడలిలో గురువారం సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 26 వేల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని, వారందరికి కనీస వేతనాల చట్టం అమలు చేయడం లేదన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ కార్మికవర్గాన్ని అణిచివేయడానికి తీసుకువచ్చిన లేబర్‌కోడ్లను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ సహాయ కార్యదర్శి సెగ్గం యాకయ్య, సంఘం జిల్లా నాయకులు బీసు యాకయ్య, పూసల అరుణ్, వెంకన్న పాల్గొన్నారు.